జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం | 25 | జూన్ | 2025 | పేజీలు: 08

## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

బీఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



2



# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

### శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**మోమిన్ పేట్ జూన్ 24(ప్రజా జ్యోతి):** మంగళవారం మోమిన్ పేట్ మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శవాసన సభ సభాపతి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా 70 లక్షల వ్యయంతో పిడబ్ల్యుడి రోడ్డు నుండి బాల్ రెడ్డి గూడ వరకు బి.టి రోడ్డుకు శంకుస్థాపన , 60 లక్షలతో బాల్ రెడ్డి గూడాలో చేపట్టిన అంతర్గత రోడ్లకు ప్రారంభోత్సవం, 67 లక్షల వ్యయంతో పిడబ్ల్యుడి నుండి ఎంకేపల్లి వరకు చేపట్టే బి.టి రోడ్డు పనులకు శంకుస్థాపన, మోమినిపేట్ మండల కేంద్రంలో 80 లక్షల వ్యయంతో నిర్మించిన డిసిసిబి భవనం ప్రారంభం, కేసారం లో 3.06 కోట్ల వ్యయంతో చేపట్టే 33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ కు సభాపతి ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కావలసిన నిధులను ..మిగతా 2లో

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ అక్రమ కట్టడాలు ఏర్పాటు చేస్తే కేసులు తప్పవు





4

ఏసీపీ శంకర రాజు

రోడ్డు ఆక్రమణలు తొలగించిన టాఫిక్ పోలీసులు..

## హైవే డ్రైనేజి నిర్మాణంలో ఎన్నో మలుపులు


లెక్క తప్పుతున్న కాంట్రాక్టర్!

రాజకీయ పలుకుబడితో ఇష్టానుసారం

రోడ్డును ఆక్రమించిన భవనాలను కాపాడుకునే ఎత్తుగడలు

8





# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

మంజూరు చేస్తున్న అన్నారు. గత పదేళ్ళలో వికారాబాద్ నియోజకవర్గంలోని రోడ్లు దారుణంగా అయ్యాయని , రోడ్లు బాగాలేక కొన్ని గ్రామాల పిల్లగాళ్ళకు పిల్లనిచ్చే పరిస్థితి లేదని నేను అసెంబ్లీలో చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. పదేళ్ళలో రోడ్లు బాగాలేక మీరందరూ ఎంత ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసని అందుకే మన ప్రభుత్వం వచ్చాక మొదట రోడ్లను బాగు చేయిస్తున్నానని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 600 కోట్ల రూపాయలను రోడ్ల కోసం మంజూరు అయ్యాయని, గల్లి గల్లీకి ప్రతి గ్రామంలో 60 లక్షల నుండి కోటి రూపాయలతో సిసి రోడ్లను వేయి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఊర్లకు వచ్చే తారు రోడ్లను కూడా అధిక నిధులను కేటాయిస్తూ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

నియోజకవర్గంలో లో ఓల్టేజి విద్యుత్తు సమస్యలు లేకుండా అవసరమైన నూతన సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నాని తద్వారా వ్యవసాయ విద్యుత్తు మోటార్లతో పాటుగా, గృహ, పారిశ్రామిక అవసరాలకు ఇబ్బందులు ఉండవని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు.

నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఉన్న భూములలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నానని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంటాయని ఆయన అన్నారు.

మోమిన్ పేట మండలం ఎన్కతల లో 862 ఎకరాలలో ఏర్పాటు చేసిన పారిశ్రామిక పార్క్ లో 45 కోట్ల రూపాయలతో రోడ్లను వేయటం ప్రారంభించామని దీని ద్వారా రాబోయే రెండు సంవత్సరాలలో 5,000 పెట్టుబడులు మరియు 25 వేల మందికి ఉపాది లభిస్తుందని స్పీకర్ తెలిపారు.

అనంతగిరి కొండను వెయ్యి కోట్లతో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి మెగా సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని ఈ ప్రాజెక్టు ద్వారా రెండు నుండి మూడు వేల మందికి ఉద్యోగాలు లభించడంతో పాటుగా స్థానికులకు ఉపాధి కలుగుతుందని తెలిపారు.

మీ అందరి సహకారంతో వచ్చిన ఏడాదిన్నర లోనే ఇన్ని మంచి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేయగలిగామని ఇంకా మీ ఆశీస్సులతో వచ్చే మూడున్నర ఏళ్ళలో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తానని మీకు మాట ఇస్తున్నానని ఆయన అన్నారు.

గతంలో వ్యవసాయ పెట్టుబడుల కోసం, విత్తనాలు, ఎరువుల కోసం వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్ళేవారుని సహకార బ్యాంకులు ఏర్పాటు అయ్యాక ఆ పరిస్థితి మారిందని తెలిపారు.

సహకార బ్యాంకు యజమానులు రైతులే, చైర్మన్లు రైతుల ప్రతినిధులు మాత్రమేనని స్వలాభం చూసుకోకుండా, సేవాభావంతో పనిచేసే బ్యాంకులు, సొసైటీలలో అద్భుతమైన ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

రైతులు సంతోషంగా పంటలు పండించే విదంగా సహకార సంఘాలు తోడ్పాటు అందించాలని దీనితో పాటుగా ఎరువులు, విత్తనాలను కూడా సకాలంలో అందిస్తే రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన సూచించారు.

మోమిన్ పేట్ బ్రాంచి బ్యాంకు ఏడాదికి 165 కోట్ల రూపాయల వ్యాపారంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నందుకు



స్పీకర్ అందరికీ నా శుభాకాంక్షలు తెలిపారు. మోమిన్ పేట్, మర్పల్లి, బంట్వారం మండలాల పరిధిలోని 15,000 మంది రైతులు రుణాలు పొందుతున్నారని ఆయన తెలిపారు.

వానాకాలం సీజన్ మొదలుకాగానే ప్రతి ఏడాది రైతులు పెట్టుబడుల ఖర్చుల కోసం బ్యాంకు రుణాలు తీసుకుంటారుని ఈ పరిస్థితి మారాలని నేను కోరుకుంటున్నానని ఆయన అన్నారు. అప్పుల కోసం కాదు తమ పంట లాభాల డబ్బులను బ్యాంకు ఖాతాలలో డిపాజిట్ చేసే విదంగా రైతులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

రైతులు సాంప్రదాయ పంటలే కాకుండా మార్కెట్లో డిమాండ్ ఉన్న, ఎక్కువ లాభాలను ఇచ్చే పంటలను రైతులు సాగు చేయాలని ఆయన రైతులకు సూచించారు. వికారాబాద్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరగా ఉన్నది. కూరగాయలు, పూలు, పండ్లు వంటి పంటలు సాగుచేస్తే డిమాండ్ ఉంటుందని అదేవిధంగా అధునాతన పద్దతులలో సాగుచేస్తే దిగుబడి పెరగడంతో పాటుగా, నాణ్యత బాగుండడంతో ఎక్కువ ధర వస్తుందని ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధి,, రైతుల సంక్షేమం కోసం అధికంగా నిధులను కేటాయిస్తుందని ఆయన అన్నారు.

గత ఏడాదిన్నరలో వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం లక్ష అయిదు వేల కోట్లను ఖర్చు చేసిందని తెలిపారు.

పంట రుణమాఫీ 20 వేల 616 కోట్లు, రైతు భరోసా 12 వేల 682 కోట్లు, ధాన్యం కొనుగోలు, సన్న వడ్ల బోనస్ కలిపి 43 వేల 835 కోట్లు, కరంటు మోటార్లకు ఉచిత విద్యుత్తుకు 16 వేల 691 కోట్లు, వానాకాలం రైతు భరోసాకు 8 వేల 675 కోట్లు, రైతు భీమా ఒక వెయ్యి 455 కోట్లు, పంటల బీమా ఒక వెయ్యి 300 కోట్లు మొత్తం కలిపి అక్షరాల ఒక లక్షా అయిదు వేల 254 కోట్లను అందించడం జరిగిందని ఆయన అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రైతులపై ప్రేమ, బాధ్యత ఉన్నది కాబట్టే ఇంత ఎక్కువ ఖర్చు చేశారని ఆయన అన్నారు.

రైతుల బాధలను తొలగించి భూ రికార్డులను సక్రమంగా ఉంచడానికి భూ భారతిని ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిందని, ధరణి పేరుతో గత ప్రభుత్వం చేసిన తప్పులను సరి చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన 8 లక్షల 20 వేల కోట్ల అప్పులకు మిత్తీలు, అసలు వాయిదాలు కట్టడానికే రాష్ట్ర బడ్జెట్లో సగం పోతుందని దీన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్ధుడు, గత ముఖ్యమంత్రి చేసిన అప్పులను తీర్చడంతో పాటుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను మీకోసం అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు.

ఇంతకు ముందు మహాలక్ష్మి పథకం ద్వారా మా అక్కా చెల్లెల్లు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని ఆయన అన్నారు.

200 యూనిట్ల లోపు విద్యుత్తు వాడుకునే పేదల కుటుంబాలకు కరంటు బిల్లులు లేవు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల పెంచామని, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్నట్లు అయిన తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. పేదలకు కాసింత నీడ ఇవ్వాలనే మంచి ఆశయంతో ఒక్కో ఇంటికి అయిదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నియోజకవర్గంలో కూడా స్వంత ఇల్లు లేని పేదలందరికి ఏడాదికి కొంతమందికి చొప్పున అందరికి ఇళ్ళను మంజూరు చేయిస్తానని ఆయన అన్నారు. ఇవే కాదు మేనిఫెస్టోలో పెట్టకున్నా పేదలు కూడా తృప్తిగా కడుపు నిండా అన్నం తినాలనే మంచి ఆశయంతో దేశంలోనే మొదటి సారిగా మన తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషర్ షాపుల ద్వారా అందిస్తున్నామని, కొత్త రేషన్ కార్డులను కూడా జారీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

యువకులకు ఉపాధి కల్పించాలని రాజీవ్ యువ వికాసం ద్వారా సబ్సిడీ తో రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విదంగా వానాకాలం పంటల సాగుకు రైతు భరోసా డబ్బులు తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మోమిన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ కోత్తకుర్వ సత్తయ్య, జనరల్ మేనేజర్ ప్రభాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్లు కిషన్ నాయక్,అంజి రెడ్డి, మొగులయ్య,పిఎసిఎస్ చైర్మన్లు విష్ణువర్ధన్ రెడ్డి, రామచంద్రారెడ్డి,ప్రవీణ్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ నారాయణ రెడ్డి, ఆర్టిఏ సభ్యులు జాఫర్, మండల ప్రత్యేక అధికారి సదానందం, పంచాయతీ రాజ్ ఇఇ ఉమేష్ కుమార్, డీఇఇ మాధవరెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసిల్దార్ రవీందర్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు

## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా : బీఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ జూన్ 24(ప్రజా జ్యోతి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోని ఏరోనాటిక్స్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ సొసైటీ (ఏరో నగర్) సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని మౌళిక వసతులపై వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లు, వార్డుల్లోని అనేక ప్రాంతాలలో మౌళిక వసతులను కల్పించామని, రానున్న రోజుల్లో ఏరో నగర్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరోనాటిక్స్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఏ.తిరుపతి రావు, సెక్రటరీ టి. రాజగోపాల్, కోశాధికారి కె. సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఏ. వీరా రాణి, కాలనీ వాసులు సుబ్బు యార్లగడ్డ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ గౌడ్

### బండ్లగూడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్, కృష్ణారెడ్డి



రాజేంద్రనగర్, జూన్ 24 (ప్రజా జ్యోతి) రైతు పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని బండ్ల గూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి

ఇప్పటివరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాల రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమన్నారు రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడు లేనివిధంగా

కేవలం 9 రోజుల్లోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. తెలంగాణలో పేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు

రైతు భరోసాలు ప్రజ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 400వ షో రూమ్ ప్రారంభం



సోమాజిగూడ,జూన్24(ఆంధ్రప్రభ) :ప్రపంచంలోనే అతిపెద్ద రిటైల్ ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ 400వ షోరూం ప్రారంభోత్సవంతో అంతర్జాతీయ స్థాయిలో ఒక గొప్ప మైలురాయిని చేరుకుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమాజిగూడ లో సంస్థ ప్రతినిధులు మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ మాట్లాడుతూ నోయిడాలో మా 400వ షోరూమ్ ను ప్రారంభించడం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము. ఈ మైలురాయి మా వృద్ధి ఆశయాలకు నిదర్శనం మరియు భారతదేశం మరియు ప్రపంచ వ్యాప్తంగా నంబర్ 1 గ్లోబల్ జ్యువెలరీ రిటైలర్గా పేరుగాంచాలనే మా ప్రయాణంలో నిరంతరం విస్తరిస్తున్న మా అడుగుజాడలను సూచిస్తుంది. మా లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రముఖ పాత్ర పోషించిన మా కస్టమర్లు, నిర్వహణ బృందం సభ్యులు, వాటాదారులు మరియు ఇతర ప్లేక్ హోల్డర్స్ అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 60 కొత్త షోరూమ్లు మరియు తయారీ యూనిట్లను స్థాపించడం మరియు 78,000 కోట్ల రూపాయల టర్నోవర్ను సాధించడం లక్ష్యంగా చేసుకుని, వృద్ధిని పెంచడానికి 5,000 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టడం లక్ష్యంగా ఒక సమగ్ర వ్యాపార వ్యూహాన్ని అమలు చేస్తున్నాము." అన్నారు.

# మైలార్దేవుపల్లిలో విషాదం

### లక్ష్మిగూడలో ప్రమాదవశాత్తు బావిలో పడి ఐదు సంవత్సరాల బాలుడు గల్లంతు

### ఘటన స్థలానికి చేరుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు, ఎన్టీఆర్ఎఫ్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు

### బావిలో బాలుడు మృతదేహం కొరకు గాలింపు





రాజేంద్రనగర్, జూన్ 24 (ప్రజా జ్యోతి) ఓ బాలుడు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడలో చోటుచేసుకుంది.

మైలార్దేవుపల్లి సిఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం సమయంలో లక్ష్మి గూడా లోని రాజీవ్ గృహకల్ప వద్ద ఉన్న బావిలో ఐదు సంవత్సరాల బాలుడు ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు పడినట్లు సమాచారం రావడంతో వెంటనే ఘటన స్థలానికి మైలార్దేవుపల్లి పోలీసులు, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది, హైడ్రా సిబ్బంది,ఫైర్ సిబ్బంది, గజ ఈతగాలను పిలిపించడం జరిగిందని ఆ బావిలో నీరు ఎక్కువగా ఉండటం వల్ల నీటిని తోడే పనిలో ఉన్నామని అనంతరం బాలుడు గల్లంతయాలని బాలుడి మృతదేహం కొరకు గాలింపు చర్యలు చేపట్టామన్నారు.

# మైలార్దేవుపల్లిలో డ్రగ్స్ పట్టివేత

### మైహఫీల్ హెూటల్ రెస్టారెంట్ పక్కన ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు డ్రగ్స్ పట్టివేత

### ఒకరు అరెస్ట్, పరారీలో ప్రధాన నిందితుడు

### నిందితుడి నుండి 23 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్, బజాజ్ పల్సర్, ఒక సెల్ ఫోన్ స్వాధీనం సీజ్



రాజేంద్రనగర్, జూన్ 24 (ప్రజా జ్యోతి) గుట్టు చప్పుడు కాకుండా డ్రగ్స్ విక్రయిస్తున్నారని శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులకు సమాచారం రావడంతో దాడులు నిర్వహించి డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తితో పాటు అతని వద్ద నుండి డ్రగ్స్, బైకు స్వాధీనం చేసుకున్న ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మైహఫీల్ హెూటల్ రెస్టారెంట్ పక్కన చోటు చేసుకుంది.

శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైలార్దేవ్ పల్లి లో ఉన్న మహాఫీల్ హెూటల్ రెస్టారెంట్ పక్కన డ్రగ్స్ విక్రయిస్తున్నారని పక్కా సమాచారం రావడంతో ఏకకాలంతో దాడులు నిర్వహించి, అక్కడ డ్రగ్స్ విక్రయిస్తున్న ప్రకాశం జిల్లాకు చెందిన వట్టి జగదీశ్వర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 23 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ బజాజ్ పల్సర్ బైక్ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు బెంగళూరుకు చెందిన సైఫ్ షరీఫ్ పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామని త్వరలో పట్టుకుంటామని పేర్కొన్నారు.

# సీతఫలమండి వీరయ్య గల్లీలో కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ పర్యటన

### సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ



సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్.24 (ప్రజా జ్యోతి ):సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని సీతఫలమండి వీరయ్య గల్లీలో కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ మంగళవారం పర్యటించారు. స్థానికుల ఆహ్వానం మేరకు ఆ ప్రాంతంలో ఆమె పర్యటించారు ఈ సందర్భంగా స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు నూతన సీసీ రోడ్ ఏర్పాటు చేయాలని స్థానికులు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు , స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ .. ఈ రోడ్ కు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే పంపమని ప్రణాళికలు రూపొందించినట్లు త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని అని అన్నారు, వెంటనే పనులు ప్రారంభిస్తాము అని హామీ ఇచ్చారు , చెట్టు కొమ్మలు బారీగా ఉన్నాయని హై టెన్షన్ వైర్లకు తాకుతున్నాయి అని అన్నారు సంబంధిత అధికారులతో మాట్లాడి చెట్టు కొమ్మలు తొలగిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ, శ్రీనివాస్ , పవన్ , రాజు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తూ అక్రమ కట్టడాలు ఏర్పాటు చేస్తే కేసులు తప్పవు

**ఏసీపీ శంకర రాజు**

**రోడ్డు ఆక్రమణలు తొలగించిన ట్రాఫిక్ పోలీసులు..**

**బోయినపల్లి ఏడుగుడుల దేవాలయం ప్రాంతం లో రోడ్డు పై వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ శంకర రాజు సిబంది ..**




సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .జూన్ .24 ( ప్రజా జ్యోతి ): కంటోన్మెంట్ ఒకటవ వార్డ్ లోగల బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడుగుడుల దేవాలయం ప్రధాన రహదారి లో రోడ్డును ఆక్రమించి నిర్మించిన పలు అక్రమ కట్టడాలను ఎసిపి శంకర్ రాజు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు మంగళవారం తొలగించారు.పోలీస్ కమీషనర్ సివి ఆనంద్,ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిస్, డిసిపి రాహుల్ హెగ్డే, అదనపు డిసిపి వేణుగోపాల రెడ్డి ల ఆదేశాల మేరకు ఈ అక్రమ కట్టడాలను తొలగించినట్లు తెలిపారు.రోడ్డు ఆక్రమణల వలన వాహనాలు రోడ్డుపైన నిలుపుతు ఒడంతో పలు సందర్భాలలో ప్రమాదాలు జరుగుతు ప్రజలు గాయాలపాలవడమే కాకుండా,కొంతమంది మరణించిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయని ఆయన తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రోడ్డు వెడల్పు పనులు చేపడుతు ఆక్రమణలు తొలగిస్తున్నామని పేర్కొన్నారు.రోడ్డు ఆక్రమణలతో మైనర్లు వాహనాలు నడపడం త్రిబుల్ రైడింగ్ చేయడం వలన రోడ్డు ఇరుకుగా ఉండడంతో ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయని తెలిపారు.రోడ్డు ఆక్రమణలను చేపట్టిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ప్రజలను రోడ్డు ప్రమాదాల బారినుండి కాపాడదానికే చర్యలు చేపడుతున్నామని,ఈ కార్యక్రమంలో తమ స్వార్ధం ఏం లేదంటు ఎసిపి తెలిపారు.రోడ్డు అక్రమణలు చేపట్టిన వారికి రెండు రోజులు సమయం ఇస్తున్నామని వారే తొలగించుకున్నట్లైతే ఎలాంటి నష్టం జరగదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐలు మధుబాబు,జానకి రాం,ఎస్ఐలు అశోక్ రెడ్డి,దేవదాస్,బోయినపల్లి ఎస్ఐ రాజు,ఎఎస్ఐ రమేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.



## మైనర్ బాలుడు కత్తి తో దాడి యువకుడికి గాయాలు

సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్.24 (ప్రజా జ్యోతి ): ఓ యువకుడి పైన కత్తి తో ఓ మైనర్ బాలుడు దాడి చేసిన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు తెలిపిన వివరాల ప్రకారం న్యూ బోయినపల్లి ఖడక్ పురాలో నివాసం ఉంటున్న కశ్యప్ కుమార్ పూల వ్యాపారం చేసుకుంటూ జీవనము సాగిస్తుంటాడు, అయితే సోమవారం రాత్రి పని ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమం లో తన సోదరుడు ఫోన్ లో ఆడుతూ కనిపించడం తో సోదరుడిని మందలించాడు ఇంతలో ప్రక్కనే వున్నా అదే ప్రాంతానికి చెందిన మైనర్ బాలుడు కలుగ చేసుకుని కశ్యప్ కుమార్ తో గొడవకు దిగాడు ఇద్దరి మధ్య మాట మాట పెరిగింది ఇంతలో కోపంతో రగిలిపోయిన మైనర్ బాలుడు ఇంట్లో నుండి కూరగాయ ల కత్తి ని తీసుకువచ్చి కశ్యప్ కుమార్ పైన దాడికి దిగాడు ఈ ఘటనలో అతడికి మూడుచోట్ల గాయాలు అయినవి దీంతో బాధితుడి ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు మైనారు బాలుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు

### గుంతలు తీశారు.. పూడ్చడం మరిచారు



చేవెళ్ల జూన్ 24(ప్రజా జ్యోతి):చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కేబుల్ లైన్ కోసం గుంతలు తీసి పూడ్చడం మరిచారు. రోడ్డు పక్కనే గుంత ఉండడంవల్ల వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని అధికారులు చొరవ తీసుకుని గుంతలను పూడ్చాలని కోరారు.

### రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**వ్యక్తిని ఢీ కొట్టిన గుర్తు తెలియని ద్విచక్ర వాహనం**



యాచారం, జూన్ 24 (ప్రజాజ్యోతి): ఓ గుర్తు తెలియని వ్యక్తిని ఓ గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందారు. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈనెల 22న మధ్యాహ్నం ఒంటిగంటకు నక్క గుట్ట తండా సమీపంలోని గూగీ ప్రాపర్టీస్ వెంచర్ వద్ద ఓ గుర్తు తెలియని బాటసారి అతని దారిలో వెళ_న్నాడు. అంతలోనే గుర్తు తెలియని ద్విచక్ర వాహనదారుడు బాటసారినీ ఢీకొనడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆయనను అంబులెన్స్ ద్వారా ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం ఉదయం 6 గంటలకు మృతి చెందినట్లు పోలీసులు చెప్పారు. పిఎస్ లోని సెక్షన్ ఇన్చార్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## రైతు భరోసా నిధులు వచ్చాయంటూ కొత్త మోసాలు

**ఏసీపి కేపీవి రాజు**

**సైబర్ మోసాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద రైతులకు అవగాహన**



యాచారం, జూన్ 24 (ప్రజాజ్యోతి): రైతు భరోసా నిధులు వచ్చాయని సైబర్ నేరగాళ్లు రైతులను మోసం చేస్తారని అలాంటి వారిపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏసీపి కేపీవి రాజు రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులు సైబర్ నేరాల పట్ల ఏ విధంగా అవగాహన, అప్రమత్తను కలిగి ఉండాలో మంగళవారం రైతులకు వివరించారు. రైతు భరోసా నిధులు వచ్చాయని ఫోన్ కాల్స్ చేస్తారని కాల్ చేసి రైతులకు లింకుల ద్వారా ఇంకా మీకు రెండు ఎకరాల వరకు డబ్బులు పడతాయని మీకు అదనంగా డబ్బులు వచ్చాయని ఓటిపి చెప్పమంటూ మోసం చేసి నమ్మబల్కుతారని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. లింకులు నొక్కడం వల్ల ఉన్న డబ్బులు కూడా స్వాహా అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. రైతుల బ్యాంక్ అకౌంట్లకు ఫోన్ నెంబర్లు లింక్ అయి ఉంటాయని మెసేజ్ పంపామని మెసేజ్ ల మీద నొక్కాలని చెబుతారని మెసేజ్లను ఎవరు నమ్మవద్దని సూచించారు. అలాంటివారు ఎవరైనా ఫోన్ చేస్తే వెంటనే వ్యవసాయ అధికారుల్ని సంప్రదించి నిజాలను నిర్ధారించుకోవాలని తెలిపారు. లేని క్రమంలో పోలీసులకు సమాచారం అందివ్వాలని కోరారు. ప్రభుత్వం ద్వారా ఏదేని సంక్షేమ పథకాలు అమలవుతున్న క్రమంలో రాష్ట్రానికి చెందిన ప్రజలతో చత్తీస్గఢ్, బీహార్ ఇతర రాష్ట్రాలకు చెందిన గుర్తు తెలియని వ్యక్తులు తెలుగు వాళ్ళుగా తెలంగాణ భాషలో మాట్లాడుతూనే రైతుల్ని నమ్మించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అప్రమత్తంగా ఉండడం మంచిదని సూచించారు. ఫోన్ల ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు రైతు భరోసా గురించి మాట్లాడితే విషయాన్ని సాటి రైతులందరికీ తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పోలీసులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాల విక్రయం

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**

**పుస్తకాల గదిని సీజ్ చేసిన విద్యాశాఖ అధికారులు**




చేవెళ్ల జూన్ 24(ప్రజా జ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ముందు మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన చేశారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారని సమాచారం మేరకు ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. విద్యాశాఖ అధికారులకు సమాచారం అందజేశారు. విద్యాశాఖ అధికారులు స్కూల్ ను తనిఖీ చేసి పుస్తకాలు ఉన్న గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ఎటువంటి అనుమతులు లేకుండా స్కూల్లోనే అధిక ధరలకు పుస్తకాలు, యూనిఫామ్ అమ్ముతున్నారని మండిపడ్డారు. సాధారణ నోటుబుక్ ధర 50 ఉంటే స్కూల్ అందించే నోట్బుక్ 100 రూపాయలకు అమ్ముతున్నారని బుక్ పై స్కూల్ లోగో బ్రాండ్ పేరు ఉంటుందని తల్లిదండ్రులకు చెప్పి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అధిక ధరలకు పుస్తకాలు విక్రయించడం ద్వారా తల్లిదండ్రులకు భారంగా ఉంటుందని విద్యార్థుల నుండి అధికంగా వసూలు చేస్తే విద్యార్థి నాయకులతో కలిసి ఉద్యమం చేపడుతామన్నారు. చేవెళ్లలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి సమీర్ మాల చందు ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ నాయకులు తేజ, చిరంజీవి, ఇర్ఫాన్ విష్ణు, మునీర్, సాయికుమార్ పాల్గొన్నారు.



## షాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# రైతు భరోసా సంబరాలు

**రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకి పంటకి పెట్టుబడి**

**సహాయం ఎకరానికి 12,000/- చొప్పున ప్రతి రైతుకి తన ఖాతా లో జమ చేయడం**

**జరిగింది**

**చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్**





**షాబాద్ జూన్ 24(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకి పంటకి పెట్టుబడి సహాయం ఎకరానికి 12,000/- చొప్పున మన చేవెళ్ళ నియోజక వర్గం లోని ప్రతి రైతుకి తన ఖాతా లో జమ చేయడం జరిగింది ఈ సందర్భంగా భీమ్ భరత్ గారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటివరకు ఒక కోటి 49 లక్షల 39వేల 111మంది రైతులకు ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది,అగ్ర నేతలు %హా×జజ% అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారికి శ్రీమతి సోనియా గాంధీ గారికి రాహుల్ గాంధీ గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి మంత్రివర్గానికి అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు నిర్వహించారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ గారు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి గారు,టీ పి సి సి కార్యదర్శి రామ్ రెడ్డి,షాబాద్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు, చెన్నయ్య, మాజీ సర్పంచ్ రవీందర్, చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలకృష్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి , నర్సింలు గౌడ్ , పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ మల్లేష్ , బందయ్య, వేణు , వెంకటాయ్య , సత్య నారాయణ , నర్సింలు , మాధవ రెడ్డి , ఎంపీటీసీ అశోక్ , అంతరం బుచ్చయ్య,కొమరబండ దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య , తళ్ళపల్లి బాలరాజు తదితర నాయకులు,

మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానయ్య ,ఎంపీటీసీ గణేష్ ,, కరణ్ కుమార్ , గన్నెపాగ నర్సింగ్ రావు, డైరెక్టర్ బాల కృష్ణా రెడ్డి , మాజీ ఎంపీటీసీ యాదయ్య , జనరల్ సెక్రటరీ ఎం డి మినహుద్దీన్, ఫిషర్ మెన్ అధ్యక్షులు బిక్షపతి , ముఖ్య నాయకులు మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు బిసి సెల్ అధ్యక్షులు మైనార్టీల నాయకులు అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ఎస్ఈఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేశారు..

# మౌలిక వసతుల కల్పనకు కృషి

**మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**ప్రజా సమస్యలపై శాంతినగర్ కాలనీలలో జిహెచ్ఎంసి అధికారులతో పర్యటించిన కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి**





**రాజేంద్రనగర్, జూన్ 24 (ప్రజా జ్యోతి)** మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజా సమస్యలపై రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ లోని శంతినగర్ కాలనీలలో మంగళవారం జిహెచ్ఎంసి, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులతో పర్యటించి, ప్రజా సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్న కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి.

నేతాజీ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విధ్వంసమై రోడ్డుపై పారుతుంటే అధికారులకు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య మొదట్లోనే పరిష్కరిస్తే ఇంత పెద్ద సమస్యగా మారదు అన్నారు. ఇప్పటికైనా అధికారులు కాలనీలో పర్యటించి ప్రజలకు సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని కోల్పోతున్నారు అన్నారు. ఇప్పటికైనా త్వరితగతిన సమస్యను పరిష్కరించాలన్నారు. కొన్ని కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు జిహెచ్ఎంసి అధికారులు ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే మంజూరు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్వహించే సీసీ రోడ్డు పనులను కలిసి అదేవిధంగా సిసి రోడ్డుకు అనుసంధానం చేస్తూ మిగిలిన ఉన్న సిసి రెడ్డు పనులను మంజూరు కి పంపించాలని అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. డివిజన్ పదితో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా నాణ్యతల్లో పాలు లేకుండా నన్నుత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు కొరవడితే సహించేది లేదన్నారు. డివిజన్ పరిధిలో త్వరతగతిన దశల వారీగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డివిజన్లో ఎక్కడ సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు నరసింహ మూర్తి, రాహుల్, ప్రసాద్, వినయ్, రమేష్, బిజెపి నాయకులు అడికే శివ, షకీల్, భాస్కర్,ఉజ్వల్, ఋషి, పవన్, నిర్మల్, రామ్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మా కాలేజీలో చేర్పించండి

**ప్రవేశాల కోసం విస్తృత ప్రచారం**

**విద్య ఉన్నతికి అధ్యాపకుల భరోసా**





**చేవెళ్ల జూన్ 24(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేర్పించాలని అధ్యాపకులు పల్లె బాట పట్టారు. ఈ నెల 23, 24 తేదీలలో కళాశాల పరిధిలోని పలు గ్రామాలలో అధ్యాపకులు ప్రవేశం కోసం ఊరు వాడలో విస్తృత ప్రచారం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మేము ఉన్నామని భరోసా ఇస్తూ తమ కళాశాలలో చేర్పిస్తే విద్యాభివృద్ధికి బాటలు వేస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో మౌలిక సదుపాయాల వసతుల కల్పన నాణ్యమైన విద్య అందిస్తుందని, అన్ని కోర్సులో అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారని ప్రవేట్ కళాశాలలకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని తల్లిదండ్రులకు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం రమేష్ బాబు డాక్టర్ ఎంఎ మాలిక్ డాక్టర్ విజయలక్ష్మి కవిత దామోదర్ సతీష్ రవీందర్ పాల్గొన్నారు.

## రంగన్న చొరవతో సాగుకు అనువుగా ఉన్న భూములకు రైతు భరోసా



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 24 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న మండలాలలో సాగుకు అనువుగా ఉన్న భూములకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలంటూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చొరవ చూపి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి సాగుకు అనుకూలంగా ఉన్న భూములకు వెంటనే రైతు భరోసా నిధులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు అందజేసినట్లు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని,రైతు బిడ్డ సీఎం రేవంత్ రెడ్డికి రైతుల బాధలు తెలుసునని ఆయన పెద్ద మనసుతో రైతు భరోసాను అందించేందుకు ఆదేశాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, ఇందుకు గాను ప్రత్యేక చొరవ చూపిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కన్న తల్లిని కడతేర్చిన కన్న కూతురు



కుత్బుల్లాపూర్ జూన్ 24(ప్రజా జ్యోతి) మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున తల్లిని కూతురు తన ప్రియుడితో కలిసి హత్య చేసింది. ఎన్ ఎల్ బి నగర్ లో అంజలి(39) కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారు. అంజలి కూతురు తేజశ్రీ(16) ప్రస్తుతం పదోతరగతి చదువుతోంది. ప్రేమ వ్యవహారం తల్లికి తెలియడంతో పలుమార్లు కూతురును మందలించింది. తన ప్రేమకు తల్లి అడ్డుగా ఉండడంతో హత్య చేయాలని ప్లాన్ వేసింది. బాలిక తన ప్రియుడు శివ(19)తో కలిసి తల్లి గొంతు నులిమి, తలపై కొట్టి హత్య చేసింది. శివకు తోడుగా అతడు తమ్ముడు యశ్వంత్ కూడా హత్యలో పాలుపంచుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. గతంలో శివతో తేజశ్రీ పారిపోయినట్టు అంజలి బంధువులు ఆరోపణలు చేస్తున్నారు. మృతురాలు చాకలి ఐలమ్మ మునిమనవరాలు అని బంధువులు వెల్లడించారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం



బషీరాబాద్ జూన్ 24 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం రోజు ఏఎంసీ చైర్మన్ జి మాధవరెడ్డి అధ్యక్షతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు డైరెక్టర్లతో పల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంలో ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీకి సంబంధించిన పలు ఫర్నిచర్, ఎక్కడైనా టూరు వెళ్లడానికి సంబంధించిన విషయాలు, పలు మార్కెట్ కమిటీకి సంబంధించిన అభివృద్ధి విషయాలు చర్చించుకొని తీర్మానం చేసి పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్, మార్కెట్ కమిటీ సెక్రటరీ సిద్ధమ్మ, డైరెక్టర్ మహేందర్ రెడ్డి, వడ్డే హనుమంతు, పెంటప్ప, ఎస్ వనమాల, మునీర్, అనూఫ్, ఎన్ నరేష్, కొవ్వూరు నరేష్, నరేష్ రాథోడ్, మోహన్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 2025 జూలై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి



### సిఐటియు

### చట్ట వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి!

### కనీస వేతనం 26,000/బి అమలు చేయాలి.

### ఎం చంద్రశేఖర్

### సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు

కుత్బుల్లాపూర్ జూన్ 24(ప్రజా జ్యోతి) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటారని మున్సిపల్ కమిషనర్ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మిక వర్గం శతాబ్ద కాలంగా అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లోని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్నారు. కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టం అవుతుందని కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారు అన్నారు. కార్మిక శాఖ నిర్వీర్యం చేయబడుతుందని , అందువల్లనే కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు జులై 9 దేశవ్యాప్త సమ్మె చేయాలని నిర్ణయించార న్నారు. కావున కార్మికులందరూ జూలై 9 దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు ఉద్యోగ భద్రత కల్పించి 8 గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు మున్సిపల్ కార్మికులందరికీ

ఆదివారాలు పండుగలు సందర్భంగా అందరికి వర్తించేలా సెలవులు ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇల్లులు స్థలాలు కేటాయించాలన్నారు. పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందినీ నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశాల్లో భద్రత కల్పించే దానికోసం ఎన్నిసార్లు విన్నవించిన పని భద్రత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నారు. కార్మికులకు భద్రత కల్పించి ,పని ప్రదేశాల్లో ప్రమాదాలనీ నివారించాలన్నారు. ప్రమాదాల్లో గాయపడిన

కార్మికులకు వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు జూన్ మాసంలో అందజేసే చీపుర్లు బట్టలు చెప్పులు కోట్లు సబ్బులు సకాలంలో అందజేయాలని గతంలో మాదిరిగా బట్టలు కుట్టించి ఇవ్వవలెనని లేదా బట్టలకు కుట్టుకూలీ ఇవ్వవలసిందిగా డిమాండ్ చేశారు. పే స్లిప్పులు కార్మికులందరికీ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి పెంటయ్య, సత్యనారాయణ చేన్నయ్య ,గురవయ్య మహిపాల్ ,నరసింహ,

నాగ శేషు, టి శ్రీను, బాలయ్య, శ్రీరాములు, కురుమూర్తి, బుజ్జమ్మ,

ఎర్రమంజిలి, మమత, చిట్టి మరియు తదితర కార్మికులు పాల్గొన్నారు.

## రైతు వేదిక లో రైతులతో రైతు భరోస

# సంబరాలు పాల్గొన్న పామేన భీమ్ భరత్

### 9 రోజులలో 9 వేల కోట్లు

మొయినాబాద్: జూన్ 24( ప్రజా జ్యోతి )మొయినాబాద్ మండలంలో రైతు వేదిక రైతు భరోసా సంబరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకి పంటకి పెట్టుబడి సహాయం ఎకరానికి 12000 చొప్పున మన చేవెళ్ల నియోజకవర్గంలోని



ప్రతి రైతుకి తన ఖాతాలో జమ చేయడం జరిగింది

రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటివరకు ఒక కోటి 49 లక్షల 39 మంది రైతులకు ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పీటిసి కాలే శ్రీకాంత్, పి ఎ సి ఎస్ చైర్మన్ చంద్రారెడ్డి,మొయినాబాద్ వ్యవసాయ అధికారి అనురాధ మేడం,సర్ధానగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోడ జంగయ్య, టీ టీ సి సి సభ్యులు షాబాద్ దర్శన్,జిల్లా మత్స్యకార చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్ ,మాజీ ఎంపీటీసీ పట్నం రాంరెడ్డి,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొక్క వెంకట్ రెడ్డి,జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్




రేనట్ల రాజుగౌడ్,మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్,విజయ్ రాజ్,రాఘవరెడ్డి చంద్రారెడ్డి,బద్దం మహేందర్రెడ్డి,గడ్డం వెంకట్ రెడ్డి,ఫిరోజ్,సురంగల్ చారి,మహమ్మద్ పటేల్,గుర్రాల భాస్కర్,రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నర్సింహారెడ్డి,మాడి రవీందర్ రెడ్డి,కొత్తపల్లి కృష్ణ రెడ్డి,వీరారెడ్డి, వినోద్ కుమార్ విజయ్ పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు,

# విజయశాంతి జన్మదిన వేడుకల్లో బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,జూన్ 24 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమ నాయకురాలు రాములమ్మ పేరుతో గొప్ప ప్రతిష్ట సంపాదించుకున్న విజయశాంతి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ సర్పంచ్ల సంఘంవేదిక అధ్యక్షుడు భూమన్న యాదవ్ బేరి రామచంద్ర యాదవ్.తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బృందం.ఎమ్మెల్సీ తెలంగాణ ఉద్యమ నాయకురాలు విజయశాంతి జన్మదిన ఉత్సవ వేడుకలు రాములమ్మ స్వగృహంలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుక ఘనంగా జరిగింది.తెలంగాణ 33 జిల్లాల నుండి హైదరాబాద్ పట్టణం చుట్టు ప్రక్కల రంగారెడ్డి జిల్లా నాయకులు తెలంగాణ ఉద్యమకారులు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. జన్మదిన వేడుక కార్యక్రమంలో సర్పంచ్ల రాష్ట్ర సంఘం వేదిక అధ్యక్షులు శ్రీ భూమన్న యాదవ్ మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం పాల్గొని విజయశాంతి కి శాలువాలతో పూల బొకేలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తేలియజేయడం జరిగింది.ముఖ్యంగా రాములమ్మ కి మంత్రి పదవి రావాలని అన్ని విధాల మంచి జరగాలని కోరుకుంటూ బీసీ సంఘాల బీసీ కులాల ఐక్యవేదిక పక్షాన బేరి రామచంద్ర యాదవ్ మరొక్కసారి శుభాకాంక్షలు అభివందనాలుతెలియజేశారు.విజయశాంతి నాయకత్వం వర్ధిల్లాలి రాములమ్మ జిందాబాద్ విజయశాంతి జిందాబాద్ రాములక్క జిందాబాద్ రాములక్క జిందాబాద్ అంటూ స్వగృహ ప్రాంగణం స్లోగన్లతో దద్దరిల్లింది యువత కేరింతలు కొడుతూ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా మణులు యువత అనేకమంది పాల్గొనడం శాలువాలతో పూల బొకేలతో సన్మానించడం జరిగింది.అభిమానులు హైదరాబాద్ జిల్లా రంగారెడ్డి జిల్లా నుండి వచ్చిన కార్యకర్తలు నాయకులు విజయశాంతి జిందాబాద్ అంటూ జన్మదిన శుభాకాంక్షలు చెప్పడం గొప్ప విషయం. కేక్ కట్ చేస్తూ అందరూ ఆనందం పంచుకోవడం జరిగింది భోజనాలు ఏర్పాటు సంతోషంగా రాములమ్మ జన్మదిన వేడుకను జరుపుకోవడం విశేషం ముఖ్యంగా హైదరాబాద్ నాయకులు రంగారెడ్డి జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ జన్మ దిన వేడుకను సుభిక్షంగా ఘనంగా జరుపుకోవడం సన్మానించడం జరిగింది. సోమవారం ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు అందరూ వచ్చి కలుస్తూనే ఉన్నారు శాలువాలతో పూలదండలతో పూల బొకేలతో కేక్స్ తో సహా వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయశాంతి ని ఆనందపరచడం సంతోష పెట్టడం ప్రజలవంతయింది.ఈ కార్యక్రమంలో భూమన్న యాదవ్ బేరి రామచంద్ర యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు, యువత అధ్యక్షులు కుమార్ యాదవ్ మహిళా మణులు కార్యకర్తలు అభిమానులు అనేక అనేకమంది పెద్దలు పాల్గొని జన్మదిన వేడుకలు సంతోష వాతావరణంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జరుపుకున్నారు కార్యక్రమంలో బత్తుల వరలక్ష్మి యాదవ్,

అంబర్పేట్ లక్ష్మి యాదవ్,రాణి యాదవ్,కరుణ, సరస్వతి మాధవి, సర్పంచుల పూర్వం వ్యవస్థాపక అధ్యక్షులు పండరి భూమన్న యాదవ్ పండరి గౌడ్ మాజీ సర్పంచ్, రమాదేవి, మాధవరెడ్డి, కరుణా శ్రీ , శంకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మోమిన్ పేట్ మండల రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో రైతు భరోసా సంబరాలు





**మోమిన్ పేట. జూన్ 24. ( ప్రజా జ్యోతి):** రైతు వేదిక దృశ్య శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా హైదరాబాద్ లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు భరోసా సంబరాలను గౌరవ స్పీకర్, జిల్లా పాలనాధికారి ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్ శ్రీధర్, సహాయ వ్యవసాయ సంచాలకులు శంకర్ రాథోడ్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్ తహసిల్దార్ రవిందర్, ఎంపీడీఓ విజయలక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ యాదవ్, మండల స్థాయి మరియు స్థానిక నాయకులు వ్యవసాయ విస్తరణ అధికారులు పెంటయ్య, చంద్రిక ,స్వాతి, శశాంక్ అధిక సంఖ్యలో రైతులు తదితరులు వీక్షించారు. జిల్లా నాయకులు నరోత్తంరెడ్డి, స్థానిక నాయకులు సుభాష్, సిరాజ్ ఎజాజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట



**పరిగి, జూన్ 24 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తాలో మంగళవారం టీపీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం పరిగి శాసనసభ్యులు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సూచన మేరకు పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ ఆధ్వర్యంలో పట్టణ మండల నాయకులు రైతులతో పెద్దఎత్తున రైతు భరోసా సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిగి ఎంఎల్ఏ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలబిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా.. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో భరోసా నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది అని అన్నారు. ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. గతంలో ఎకరాకు 10 వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మన ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున సాగు చేసిన ప్రతి వ్యవసాయ భూములకు అందించాము అని అన్నారు. ఈ నెల 16 వ తేదీన ఈ నిధుల విడుదల ప్రారంభించి.. నేటికి 100 శాతం వ్యవసాయ భూములకు భరోసా నిధుల విడుదల పూర్తి చేసి రైతుల మొఖలలో కాంగ్రెస్ పార్టీ సంతొషం నిపింది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పరశురాం రెడ్డి, అభిరామ్ పంతులు, చిన్న నర్సింలు మహిపాల్ తౌర్య నాయక్ మాధవ్ రెడ్డి రామకృష్ణ రెడ్డి రవికాంత్ రెడ్డి ఏజాజ్ అనంత రెడ్డి నసీరుద్దీన్, ఆనందం, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగర్కుంట ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**షాబాద్ జూన్ 24(ప్రజా జ్యోతి)** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నాగర్కుంట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నేడు నాగర్కుంటలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు రామయ్య రాజిరెడ్డి స్వరూప అరుంధతి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయులు తెలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు చాలామంది విద్యార్థులు ఎక్కువగా పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ ఇయర్స్ ని సెలబ్రేట్ చేసుకుంటారు కానీ బాల్య దశలో చదువుకున్న విద్యార్థులు ఒకటవ తరగతి నుంచి ఏడు వరకు చదివిన బాల్య విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల ఎన్ఓసి అందించిన మాజీ ఎంపీటీసీ



**కొడంగల్ జూన్ 21 ప్రజా జ్యోతి న్యూస్ :** అభయహస్తంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద కొత్తగా ఇల్లు నిర్మిచుటకు రూ. 5,00,000/- ఆర్థిక సహాయం (పూర్తి సబ్బిడితో) మంజూరు చేయడమైనదని ఎన్వోసీ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని మాజీ ఎంపీటీసీ శివప్ప తెలిపారు

కొడంగల్ మండలం లోని లక్ష్మీపల్లి గ్రామంలో ఇండ్ల పట్టలు ఇవ్వడం జరిగిందని తెలుపుతూ లబ్ధిదారులకు పంచాయతీ సెక్రటరీ అంజలి. %వీూజ%. శివప్ప. ఉప సర్పంచ్ పాకిరప్ప.లి చేతుల మీద గా ఇందిరమ్మ ఇండ్ల పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి 55వ వార్షికోత్సవం



**కొడంగల్ జూన్ 24 ప్రజా జ్యోతి న్యూస్ :**

01-07-1970 వ రోజున కొడంగల్ లో శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి ప్రతిష్టాపన జరిగింది. కొడంగల్ లో శ్రీ మహా లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి నిత్య పూజలు శ్రీ వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారంగా నిర్వహించడం విశేషం.పేదల తిరుపతిగా ప్రసిద్ది చెందిన కొడంగల్ శ్రీ మహా లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి 55వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసారు. సాయంకాలం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను వజ్ర వైడూర్యాలు పూల మాలలతో అలంకరించి తిరుచ్చి ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, భక్తులు పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హైవే డ్రైనేజి నిర్మాణంలో ఎన్నో మలుపులు


### లెక్క తప్పుతున్న కాంట్రాక్టర్!

### రాజకీయ పలుకుబడితో ఇష్టానుసారం

### రోడ్డును ఆక్రమించిన భవనాలను కాపాడుకునే ఎత్తుగడలు



**తాండూరు జూన్ 24:-** తాండూర్ పట్టణంలోని నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపులా నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణం పనులలో అనీక మలుపులు తిరుగుతుంది.నేషనల్ హైవే 167(ఎన్) రోడ్డును విస్తరించడంలో భాగంగా తాండూర్ పట్టణం నుండి కిలోమీటర్ మేరా రెండు వైపులా డ్రైనేజి నిర్మాణం పనులు జరుగుతున్నాయి. రోడ్డుకు సెంటర్ నుండి ఇరువైపులా 50 ఫీట్ల వరకు రోడ్డును విస్తారిస్తూ అభివృద్ధి పనులు జరుగు తున్నాయి. అయితే కాంట్రాక్టర్ రాజకీయ పలుకుబడి ఉన్న వ్యాపారస్తులు భవన యజమానులతో కుమ్మక్కై ఒక చోట ఒక్కో రకంగా మలుపులు తిప్పుతూ ఇష్టానుసారంగా డ్రైనేజీ కాలువ నిర్మాణం పనులు కొనసాగిస్తున్నారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారుల అధికారులు నిబంధనలకు విరుద్ధంగా రూటు విస్తరణలో మలుపులు తిప్పుతున్నారని విమర్శలు వస్తున్నాయి. దీనిపై ప్రజలు, వ్యాపారస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బస్ స్టేషన్ నుంచి చించోళ్లి రోడ్డ మార్గంలో నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపులా అధికారులు డ్రైనేజి నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ఫార్మర్లను తొలగించకుండానే పనులు ముగించుకుని చేతులు దులుపు కునే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం సైడ్ డ్రైన్ కాలువకు లోపల ఉన్న విద్యుత్ స్తంభాలు నియంత్రణ ట్రాన్స్ ఫార్మర్ లను తొలగించి అట్టి నిర్మాణం పనులు చేపట్టాల్సి ఉంది. కాని సదరు కాంట్రాక్టర్ తో కుమ్మక్కైన జాతీయ రహదారుల



అధి కారులు దీనికి భిన్నంగా ఎక్కడ ఉన్న ట్రాన్స్ఫార్మ ర్లను అక్కడే వదిలేసి వంకలు వంకలు తిప్పుతూ పట్టణంలోని మల్లప్ప మడిగ వద్ద డ్రైనేజి కాలువను నిర్మిస్తున్నారు. దీంతో స్థానిక ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి డ్రైనేజి నిర్మాణం పనులు సక్రమంగా జరిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.


## పంట పెట్టుబడి సాయం అందడంతో రైతుల సంతోషం




**కొడంగల్ జూన్ 24 ప్రజా జ్యోతి న్యూస్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు వానకాలం పంట పెట్టుబడి సాయం అందించడంలో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త రికార్డును నమోదు చేసిందని మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు లు అన్నారు, మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రైతు భరోసా నిధుల జమా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్నదాతలకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి రెండు పంటలకు రూ.12వేలను రైతు ఖాతాలో జమ చేసిందన్నారు, రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందన్నారు, రైతులు మాట్లాడుతూ పంట పెట్టుబడి సహాయం సకాలంలో రైతులకు అందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ రైతులు హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్. మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్. పట్టణ కార్యదర్శి రాము. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి జూనియర్ కృష్ణంరాజు. అశ్వత్. ఓం ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.

## సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు రైతులు






**కొడంగల్ జూన్ 24 ప్రజా జ్యోతి న్యూస్ :**వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోనిపర్సాపూర్ గ్రామ రైతు వేదిక లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతునేస్తంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లింగ్యనయక్, తహసీల్దార్ విజయకుమార్, ఎంపిడిఓ ఉషశ్రీ ,%ూూజూ% చైర్మన్ శివకుమార్ గుప్తా, వ్యవసాయ శాఖ అధికారులు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు , రైతులు, తదితరులు పాల్గొన్నారు.